సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
మంగళవారం 03, డిసెంబర్ 2024 పేజీలు - 8

## శివాలయంలో స్పటిక లింగానికి పూజలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో సోమవారం వేకువ జామున సుప్రభాతంతో మొదలై నిత్యారాధనలతోపాటు ప్రత్యేక అర్చనలు చేపట్టారు. ఆర్జిత సేవ రాత్రి ప్రతిష్ట మూర్తులకు ఆరాధన సహస్రనామార్చన నిర్వహించారు. అనుబంధంగా కొనసాగుతున్న మందిరంలో రామలింగేశ్వరుని కొలుస్తూ అభిషేకం అర్చనలు, రుద్రహోమం నిర్వహించారు. పాతగుట్ట ఆలయంలో లక్ష్మీ నరసింహ స్వామిని ఆరాధిస్తూ నిత్య ఆరాధనతో పాటు కళ్యాణోత్సవ పర్వాలు నిర్వహించారు. రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు అర్చన రాత్రి ఎనిమిది గంటల పదిహేను నిమిషాలకు దర్శనాలు ప్రారంభం 9 గంటలకు ఆగింపు అనగా నివేదన తదుపరి ద్వారబంధన.

# కాళేశ్వరం నుండి చుక్కనీరు రాకపోయినా రికార్డు స్థాయిలో వరి పండించిన రైతులు

- రాష్ట్రంలో66.7 లక్షల ఎకరాల్లో 1503 లక్షల మెట్రిక్ టన్నుల వరి పండింది.
- సుమారు 40,000 కోట్లు వరి ధాన్యం కొనుగోళ్ల కు అవుతాయని అంచనా
- ఎప్పటికప్పుడే రైతుల ఖాతాలో ధాన్యం కొనుగోలు డబ్బులు జమ చేస్తున్నాం
- సంక్రాంతి తర్వాత రైతు భరోసా
- ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నాం
- భారీ నీటిపారుదల, పౌరసరపాలక శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- ఎమ్మెల్యే పద్మావతి రెడ్డితో కలిసి 100 కోట్ల పైగా నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



కోదాడ, మేజర్‌న్యూస్ : కాళేశ్వరం ద్వారా నీటి చుక్క రాకపోయినా ఈ వానా కాలం రాష్ట్రంలో రికార్డు స్థాయిలో రైతులు వరి ధాన్యాన్ని పండించారని, 66.7 లక్షల ఎకరాలలో 45 లక్షల మంది రైతులు 1503 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని దేశంలో మరి ఎక్కడ లేని విధంగా పండిందని భారీ నీటిపారుదల పౌరసరపాలక శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. సోమవారం కోదాడ నియోజకవర్గంలో సుమారు 100 కోట్ల పైగా నిధులతో చేపట్టిన రహదారుల అభివృద్ధి పనులకు, స్కిల్ డెవలప్మెంట్ భవనానికి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌కు కార్యాలయానికి ఎమ్మెల్యే పద్మావత్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి ఉత్తమ మాట్లాడుతూ దేశంలో మరెక్కడ ఇంత పంట రాలేదని మంత్రి తెలిపారు. సన్నాలకు 500 రూపాయల బోనస్ అందిస్తున్నామని, సుమారుగా 40 వేల కోట్ల రూపాయలు ఈసారి వరి ధాన్యం పంటకి రైతుల ఖాతాలో జమ చేస్తామన్నారు. మంచిగా పాలన అందిస్తు అందరి ఆశీస్సులు పొందుతున్నాం అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలను అమలుపరుస్తున్నామని, మహిళలకు ఉచిత బస్సుప్రయాణం, 200 యూనిట్ల వరకు విద్యుత్తు ఉచితంగా అందిస్తున్నాంఅన్నారు. రైతు భరోసా సంక్రాంతి పండుగ తర్వాత రైతు ఖాతాలో జమచేస్తామని, వసతి గృహాల్లో చదువుకుంటున్న విద్యార్థుల కొరకు మిస్ చార్జీలు, డైట్ చార్జీలు పెంచామని, విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్, ఆర్ అండ్ బి ఈ ఈ సీతారామయ్య, ఆర్డీవో సూర్యనారాయణ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, పిసిసి మెంబర్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు, మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు,కౌన్సిలర్లు అధికారులు నియోజకవర్గంలోని అన్ని మండలాల కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

### కలెక్టర్ హనుమంతు రావు

భువనగిరి, మేజర్‌న్యూస్ : ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా త్వరిత గతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 64 దరఖాస్తులను స్వీకరించారు. అందులో రెవిన్యూ శాఖ 39, జిల్లా పంచాయతీ అధికారి 10, శిశు సంక్షేమ 5, విద్యాశాఖ 2,జిల్లా గ్రామీణ అభివృద్ధి 2, ఇఇ ఇరిగేషన్,, వైద్య ఆరోగ్య మున్సిపాలిటీ, దేవాదాయ శాఖ, ఫుడ్ ఇన్స్పెక్టర్, పోలీస్ నుండి ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్,జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి శోభా రాణి, కలెక్టరేట్ పరిపాలనాధికారి జగన్మోహన్ ప్రసాద్ జిల్లా వివిధ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## శివాలయంలో స్పటిక లింగానికి పూజలు



యాదగిరి కొండ, మేజర్ న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో సోమవారం వేకువ జామున సుప్రభాతంతో మొదలై నిత్యారాధనలతో పాటు ప్రత్యేక అర్చనలు చేపట్టారు. ఆర్జిత సేవ రాత్రి ప్రతిష్ట మూర్తులకు ఆరాధన సహస్రనామార్చన నిర్వహించారు. అనుబంధంగా కొనసాగుతున్న మందిరంలో రామలింగేశ్వరుని కొలుస్తూ అభిషేకం అర్చనలు, రుద్రహోమం నిర్వహించారు. పాతగుట్ట ఆల యంలో లక్ష్మీ నరసింహ స్వామిని ఆరాధిస్తూ నిత్య ఆరాధనతో పాటు కళ్యాణోత్సవ పర్వాలు నిర్వహించారు. రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు అర్చన రాత్రి ఎనిమిది గంటల పదిహేను నిమిషాలకు దర్శనాలు ప్రారంభం 9 గంటలకు ఆగింపు అనగా నివేదన తదుపరి ద్వారబంధన. సోమవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 34,44,195.

# రక్తదానం చేసి ప్రాణాలను కాపాడాలి

## భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి, మేజర్‌న్యూస్ : రక్తదానం చేసి ప్రాణాలను కాపాడాలని, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,సూచించారు. డిసెంబర్ 1 నుంచి 9 తేదీ వరకు నిర్వహించే ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా సోమవారం భువనగిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని స్థానిక శాసన సభ్యుడు కుంభ అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంత రావు, డిసిపీ రాజేష్ చంద్ర,రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ గంగాధర్ తో కలసి ప్రారంభించారు.104 మంది వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది రక్తదానం చేశారు.జిల్లా జె ఏ సి చైర్మన్ ఉపేందర్ రెడ్డి, జగన్మోహన్ ప్రసాద్,తెలంగాణ,గెజిటెడ్ ఉద్యోగుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శి ఖదీర్ మహమ్మద్, యూనియన్ కార్యదర్శి శ్రీకాంత్, రెవెన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శశికాంత్, పంచాయతీ కార్యవర్గ సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రారెడ్డి, చైతన్య కృష్ణ ఉద్యోగులు



సంఘ నాయకులు రక్త దానం శిబిరంలో రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

### త్రిబుల్ ఆర్ రోడ్ బాధితులకు న్యాయం చేయాలని

# ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితుల ఆధ్వర్యంలో రీజినల్ రింగ్ రోడ్ అలైన్మెంట్ భూనిర్వాసుతుల సమస్యల గురించి సోమవారం స్థానిక ఆర్డిఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సింగిల్విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ... చౌటుప్పల్ మున్సిపాలిటీ మండల ఏరియాల భూ నిర్వాసితుల రైతుల హెచ్ఎండిఏ ప్లాట్ ల యజమానుల భూములు కోల్పోయిన రైతులు చావు బతుకులో ఉన్నారని తెలిపారు. గతంలో 2017 సంవత్సరంలో త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ను దివిస్ లేబరేటరీ కంపెనీ బయట నుంచి సర్వే చేసినారని ఇప్పుడు దివిస్,శ్రీని లాబరేటరీ కంపెనీలో ఒత్తిడి వలన చౌటుప్పల్ పట్టణం నుండి వేస్తున్నారని వాపోయారు. భూ సేకరణ చట్టం 2013 ప్రకారం భూ సేకరణలో కోల్పోతున్న భూనిర్వాసులలో 80% రైతుల నుండి అంగీకార పత్రం తీసుకోవాలని భూ నిర్వాసిత రైతులతో కలెక్టర్, ఆర్డిఓ,ఎమ్మార్వో మాట్లాడి వాళ్ళకేం కావాలో అడిగి తెలుసుకుని 80 శాతం మంది రైతులు ఒప్పించి భూమి తీసుకోవాలని అన్నారు.ఈ చట్టానికి తూట్లు పడుతూ రైతులను అన్యాయంగా భూములను గుంజుకోవాలని చూస్తున్నారని తెలిపారు.చౌటుప్పల్ మున్సిపాలిటీ,రూరల్



లోని భూముల బహిరంగ మార్కెట్ ధర ఎకరానికి 1 నుండి 5 కోట్లు, ప్లాట్లు గజానికి 20000 ఉంటే ప్రభుత్వం కేవలం 10% నష్టపరిహారం ఇస్తున్నట్టు తెలిపారు. వెంటనే జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే మంత్రులు, భూ నిర్వాసితుల రైతుల కూర్చొని గ్రామ సభలు నిర్వహించి నిర్వాసితులను అభిప్రాయాన్ని సేకరిం చి తర్వాతనే భూ సేకరణ పత్రాలపై సంతకాలు చేయాలని ఆర్డీవోను కోరారు.ఈ కార్యక్రమంలో భూ నిర్వాసిత బాధితులు పాల్గొన్నారు.

# వర్తక సంఘం ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పట్టణంలో అయ్యప్ప కొండపైన సోమవారం రోజు అన్నదాన ప్రసాద కార్యక్రమం చేసిన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కొండపైన వర్తక సంఘం కమిటీ సభ్యులు, ప్రతీ సవత్సరం అయ్యప్ప కొండపైన అయ్యప్ప మాల ధరించి దీక్ష చేస్తున్న స్వాములకు వర్తక సంఘం వారు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. అందులో భాగంగా సోమవారం నిర్వహించారు. ముందుగా అయ్యప్ప కొండపైన ఆలయంలో పడిపూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పూజా కార్యక్ర మాలలో పాల్గొన్న స్వాములకు యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దర్శనానికి వచ్చిన అయ్యప్ప స్వాములకు స్థానిక అయ్యప్ప భక్తులకు అన్నదాన ప్రసాధన చేశారు. వర్తక సంఘం సభ్యులు, ఈ కార్యక్రమంలో గడ్డమీది మాదవులు గౌడ్, కొన్నే రమేష్, గుండ్లపల్లి నర్సింహ, తడుక వెంకటేష్, గడ్డమీది రాజు, బెజగం శివకుమార్, బద్ద రాణి, విఠల్ తదితర వర్తక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

### కస్తూరిబా గురుకుల పాఠశాలలో

# పిఈటి పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలి

గుండాల మండల కేంద్రంలోని కస్తూరిబా గురుకుల బాలికల పాఠశాలలో పీఈటి పోస్టుకు మహిళలే దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ఎస్ఓ విజయలక్ష్మి తెలిపారు అభ్యర్థులు డిగ్రీ బి పే డ్ చేసి యాదాద్రి భువనగిరి జిల్లా సంబంధించిన వాసులై ఉండాలని ఈనెల 4 నుండి 5 తేదీ వరకు నింపిన దరఖాస్తు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని తెలిపారు ఈ నియమకం తాత్కాలికం మాత్రమే అని తెలిపారు.

# ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరికి అందిస్తాం

## - బర్రె జహంగీర్

భువనగిరి, మేజర్‌న్యూస్ : ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమంలో పాల్గొని వార్డులో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని పిచ్చి మొక్కలను తొలగిస్తున్న కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తి చేసుకున్న నేపథ్యంలో డిసెంబర్ 1 తేదీ నుండి 9వ తేదీ వరకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రజా పాలన విజయోత్సవాలు సంబరాలు నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా 2వ రోజు భువనగిరి పట్టణ 23వ వార్డు కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా శానిటేషన్ సిబ్బందితో వార్డులో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని పిచ్చి మొక్కలను మట్టి కుప్పలను 21 ప్రాంతాలలో గుర్తించి తొలగించడం జరిగింది ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ స్థానిక కౌన్సిలర్ పడిగెల రేణుక పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తి కావస్తున్న సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రభుత్వం ఏర్పడిన నెల రోజుల్లోనే ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలకు ప్రజల నుండి అర్జీలు తీసుకొని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన రెండు రోజులకే రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అందించడం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ప్రతి ఇంటింటికి అందించడం, 500 రూపాయలకే



వంట గ్యాస్ సిలిండర్ అందించడం, ఆరోగ్య శ్రీ పథకాన్ని 10 లక్షల వరకు పెంచి ప్రైవేట్ ఆస్పత్రులలో పేద ప్రజలకు వైద్యం చేసుకునేటట్టుగా వెసులుబాటు కల్పించడం ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సంక్షేమ పథకాలు సంవత్సర కాలంలో అమలు చేసిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. రైతులకు ఏకకాలంలోనే రెండు లక్షల రుణమాఫీ అమలు చేయడం అలాగే రైతులు పండించిన వడ్లకు సరైన గిట్టుబాటు ధర అందించడంతోపాటు సన్నవడ్లకు 500 రూపాయలు బోనస్ కూడా అందిస్తూ రైతుల అకౌంట్‌లలో వారం రోజులలోనే డబ్బులు పడేటట్లుగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తుందని అన్నారు. గత పది సంవత్సరాలు పాలించిన కేసీఆర్ ప్రభుత్వం ఏడు లక్షల అప్పులు చేసి కేసీఆర్ చేసిన అప్పులకు కాంగ్రెస్ ప్రభుత్వం 60 వేల కోట్ల రూపాయలు మిత్తులు కడుతూ ఆర్థిక సమస్యలను అధిగమించి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూహామీలను చేస్తుంటే ప్రతిపక్ష పార్టీలు బిజెపి టిఆర్ఎస్ నాయకులు ఓర్వలేక ప్రజలను తప్పుదోవ పట్టించడం కోసం అనేక ఆరోపణలు కాంగ్రెస్ ప్రభుత్వం పై చేస్తుంటే ప్రతిపక్ష పార్టీల నాయకుల మాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని బిజెపి టిఆర్ఎస్ పార్టీ నాయకులకు అర్థమైందని ఎన్ని అడ్డంకులు సృష్టించిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేసి తీరుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బర్రె నరేందర్, గోపే బాబు, బందెల బిక్షపతి, ప్రభాకర్ సాయి బర్రె చంద్రకళ దర్గాయి గౌరమ్మ లక్ష్మి భారతమ్మ పుష్ప రాధా మంజుల సరోజ దీప లావణ్య లహరి సంయుక్త రమాదేవి మున్సిపల్ రెవెన్యూ ఆఫీసర్ ప్రశాంతి వార్డు స్పెషల్ ఆఫీసర్ పొట్ట శ్రీనివాస్ జవాన్ శ్రీధర్ కార్మికులు తదితరులు పాల్గొనడం జరిగింది.

సూర్య



# హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

## ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి ప్రజలకు వివరిస్తాం

## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణ రెడ్డి



బీబీనగర్,మేజర్,న్యూస్ః కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు 100 రోజుల్లో 6 గ్యారంటీలు అమలు చేస్తామని ప్రజలను మభ్యపెట్టి,ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం కాంగ్రెస్ గ్యారంటీల గారడి 6 అబద్ధాలు 66 మోసాలు అనే నినాదంతో బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు ఇంజమూరి ప్రభాకర్ ఆధ్వర్యంలో మండలంలోని పడమటిసోమారం గ్రామం నుండి వెంకిర్యాల, పల్లెగూడెం, రుద్రవెల్లి, రాఘవాపురం, చిన్నరావులపల్లి, బ్రాహ్మణపల్లి, బీబీనగర్,కొండమడుగు గ్రామాలలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అంతకు ముందు నారాయణ రెడ్డి శ్రీ లింగబసవేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గూడూరు నారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రజలను మోసం చేసి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ఏడాది పాలనలో ఏ ఒక్క గ్యారంటీని కూడా పూర్తిస్థా యిలో అమలు చేయక ప్రజలను వంచిస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల ప్రచారంలో సోనియా గాంధీ,రాహుల్ గాంధీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు,డిక్లరేషన్లన్నీ నీటి మీది రాతలే అయ్యాయి తప్ప కాంగ్రెస్ వలన ప్రజలకు మేలు జరగలేదని అన్నారు.నిరంకుశ పాలనకు స్వస్తి చెప్పి ప్రజాస్వామిక పాలన అందిస్తామన్న కాంగ్రెస్ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కేసీఆర్‌ను మించిన అబద్ధాల గారడని అన్నారు. ఇప్పటికైన 6 గ్యారంటీలను అమలు చేయాలని లేని పక్షంలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఊరుఊరునా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి ప్రజలకు వివరిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో నియోజక వర్గ సహాప్రముఖ్ సురకంటి జంగారెడ్డి,నాయకులు బోయపల్లి గోపాల్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు ముస్కె సుధాకర్ రెడ్డి,కాసుల శ్రీకాంత్ గౌడ్, భువనగిరి సదానంద్ గౌడ్,ఐలయ్య,గణేష్,శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటాం

## - వెదిరే పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ మేఘా రెడ్డి

## - మెరుగైన వైద్య చికిత్స కోసం వెదిరే బ్రదర్స్ రూ.50 వేల రూపాయల ఆర్థిక సహాయం



మునుగోడు, మేజర్‌న్యూస్ : ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటాం అని వెదిరే పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ మేఘా రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ విజేందర్ రెడ్డిలు అన్నారు. మండలంలోని కొంపెల్లి గ్రామానికి చెందిన పగిళ్ల యాదయ్య ఇటీవల ఓ ప్రైవేటు ఆసుపత్రిలో మోకాలు శస్త్ర చికిత్స చేయించుకున్నారు. విషయం తెలుసుకున్న వెదిరే బ్రదర్స్ సోమవారం పగిళ్ల యాదయ్య ను పరామర్శించి ఆరోగ్యం పరిస్థితినీ అడిగి తెలుసుకొని తమ వంతుగా రూ.50,000/- రూపాయల ఆర్థిక సాయంను అందజేశారు. తన తల్లి వెదిరే పూలమ్మ ఫౌండేషన్ ద్వారా గ్రామంలో ఏ ఒక్కరికి ఆపద వచ్చినా వారికి అండగా ఉంటాని తెలిపారు.ఆర్థిక సహాయం చేసిన వెదిరే బ్రదర్స్ చేసిన సేవలు ఎనలేనివి పలువురు గ్రామస్తులు అభినందించారు.

# కాంగ్రెస్ 6 గ్యారెంటీల మోసపూరిత హామీలకు నిరసనగా బిజెపి బైక్ ర్యాలీ



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ 6 గ్యారెంటీల మోసపూరితమైన హామీలకు నిరసనగా బిజెపి స్టేట్ పార్టీ పిలుపు మేరకు సోమవారము భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో బిజెపి పట్టణ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు డబ్బికార్ సాహెష్ అధ్యక్షతన బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా భువనగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, స్టేట్ కౌన్సిలర్ మెంబర్ ఏల చంద్రశేఖర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భువనగిరి కన్వీనర్ చిక్క కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నం శివకుమార్ ,కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సురగంటి రంగారెడ్డి, భువనగిరి చేనేత కన్వీనర్ గంజి బసవలింగం, ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు చెరుకు వెంకటేశం ,కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మేకల చొక్కా రెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ గోదాసు లింగస్వామి, తండ రమేష్ ,ప్రధాన కార్యదర్శి గొలనుకొండ ప్రభాకర్, సీత లక్ష్మణ్, వెంకటేశం, అంజి యాదవ్ ,ఒంటెద్దు సత్యం, భారత బాలరాజ్, చేరాల లింగయ్య, గోదాస్ లింగస్వామి ,చిటికలు అంబదాస్, కటకం జ్ఞానేశ్వర్, తుమ్మ లక్ష్మీనారాయణ, వంగూరి సిద్దు ,మూటపురం రవి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కోదడ నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యం



మోతే, మేజర్‌న్యూస్ : మండల కేంద్రం నుండి నరసింహులగూడెం మీదుగా ఎన్ హెచ్ 9 వరకు డబల్ రోడ్డు, ఇంటర్నల్ సిమెంట్ రోడ్డు 25 కోట్లతో రాష్ట్ర మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ శాసనసభ్యులు ఉత్తమ్ పద్మావతి రెడ్డి శంకుస్థాపన చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో నిత్యవసర సరుకులు, పండ్లు పంపిణీ



మునగాల, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని ముకుందాపురం గ్రామ శివారులో ఉన్న ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో సోమవారం మండల కేంద్రానికి చెందిన చింతకాయల నాగరాజు తన మేనకోడలు జశ్విక పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేసి నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన మేనకోడలు పుట్టినరోజు సందర్భంగా అనాథాశ్రమంలో ఉన్న వృద్ధులకు పండ్లు నిత్యావసర సరుకులు అందజేయడం ఎంతో ఆనందంగా ఉన్నదని, ప్రతి ఒక్కరూ వృద్ధాశ్రమంలో పెళ్లి రోజు, పుట్టినరోజు వేడుకలను అనాథాశ్రయంలో జరుపుకోవడం వలన వారికి ఒక పూట కడుపు నిండుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కరుణాకర్, మమత, కుమారస్వామి, సతీష్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్స్ తెలంగాణ రాష్ట్ర ఖో ఖో కెప్టెన్ నూకల వైశాలి ముదిరాజ్‌కి


# ఎమ్మెల్యే ఘన సన్మానం



దామరచర్ల, మేజర్‌న్యూస్ : జూనియర్స్ తెలంగాణ రాష్ట్ర ఖో ఖో కెప్టెన్ నూకల వైశాలి ముదిరాజ్‌కి మిర్యాలగూడ నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి క్యాంప్ ఆఫీస్ ఘనంగా సన్మానం చేశారు. మొన్న 24-11-2024 నుండి 29-11-2024లి వరకు 43వ ఖో ఖో జూనియర్స్ టోర్నమెంట్ ఉత్తరప్రదేశ్ అలీగడ్ల జరిగిన టోర్నమెంట్లో మిర్యాలగూడ నియోజకవర్గం ఖో ఖో తెలంగాణ రాష్ట్రం బాలికల కెప్టెన్ ఎంపిక అయినందుకు మిర్యాలగూడ నియోజకవర్గానికి గర్వకారణమని బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంచి ప్రదర్శన చేసిన నూకల వైశాలిని ముందు ముందు జాతీయ స్థాయిలో ఆడాలని మిర్యాలగూడ నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఆడపిల్లలు క్రీడల్లో చదువుల్లో రాణించాలని వైశాలి లాంటి క్రీడాకారులకు తెలంగాణ ప్రభుత్వం నుండి నా నుంచి ఎలాంటి సహాయ సహకారాలు అందించడానికి నా వంతుగా కృషి చేస్తానన తెలియజేస్తూ ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని తెలియజే శారు అదేవిధంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కందుల నరసింహారెడ్డి మిర్యాలగూడ నియోజకవర్గంలో ఖోఖో క్రీడాకారులను గత 15 సంవత్సరాల నుండి ఖో ఖో క్రీడాకారులను 50 మందిని జాతీయస్థాయి ఖో ఖో క్రీడాకారులను తయారు చేసిన ఉమ్మడి నల్గొండ జిల్లా అసోసియేషన్ ఖోఖో జిల్లా కోచ్ నూకల నాగేశ్వరరావుని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో దామరచర్ల మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కందుల నరసింహారెడ్డి పాల్గొని అభినందనలు తెలియజేశారు.

### ఘనంగా శ్రీ పగడాల కనకయ్య మెమోరియల్ ఫౌండేషన్

# 3వ వార్షికోత్సవ వేడుకలు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం గోడకొండ్ల రిజర్వాయర్ ఎదురుగా ఉన్న శ్రీ పగడాల కనకయ్య మెమోరియల్ ఫౌండేషన్ 3వ వార్షికోత్సవ వేడుకలు చైర్మన్ పగడాల ముత్తు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయము పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేశారు. చైర్మన్ ముత్తుకి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు వైస్ ప్రెసిడెంట్ మాదుగుల శిరీష, ట్రెజరర్ పగడాల కళ్యాణ్, జనరల్ సెక్రెటరీ మొగిలి కిషన్, శివ లింగం, సైదులు, కొండయ్య, పుష్ప, జాల గణేష్, షేక్ గాలిబ్, మాజీ సర్పంచ్ మర్ల వెంకటయ్య, సరికొండ కృష్ణ య్య,, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షు ఖలీల్, మహమ్మద్ రషీద్ తదితరులు పాల్గొన్నారు. పగడాల ఫౌండేషన్ సేవలు అమోఘం మాల్ శ్రీ పగడాల కనకయ్య మెమోరియల్ ఫౌండేషన్ సేవలు అమోఘమని మోదుల మల్లెపల్లి మాజీ సర్పంచ్ మర్ల వెంకటయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో హెూమ కార్యక్రమాలు, పూజా కార్యక్రమాలు, మందిరాలకు విరాళాలు, వయో వృద్ధులకు ప్రతినెల నిత్యవసర వస్తువులు పంపిణీ, ఆపదలో ఉన్న వారికి ఆపద్బాంధవుడు, ఎంతోమందికి కాళ్ళకి ఆపరేషన్లు, అనారోగ్యంగా ఉన్న వారికి వారి పాలిట దేవుడు, అనాధలకు, విద్యార్థులకు ఎంతోమందికి స్కూల్ ఫీజులు, కాలేజీ ఫీజులు చెల్లించారు. ఇదే విధంగా ప్రతిరోజు ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించాలని పలువురు అన్నారు. నల్లగొండ జిల్లాతో పాటు రంగారెడ్డి జిల్లా, నగర్ కర్నూల్, హైదరాబాద్ జిల్లాల వారికి ఎంతో మందికి ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు, వివిధ గ్రామాల ప్రజలు ఫౌండేషన్ చైర్మన్ ముత్తుకి వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# సిబిఐ విచారణకు సిద్ధమా

### నార్మల్ మాజీ చైర్మన్ లింగాల శేఖర్ రెడ్డి





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎన్నికల పెట్టినందుకు తమ పాలకవర్గాన్ని రద్దు చేసింది. సంస్థ నష్టాల్లో ఉందని గత చైర్మన్ హెూదాలోనే జనరల్ బాడీ సమావేశంలో ప్రకటించాను. నష్టాల్లో ఉన్న పాలకవర్గాన్ని ఎలా కొనసాగిస్తున్నారు. దీనిపై డిసిఒ చెప్పాలి. కరీంనగర్ డైరీ కిలో వెన్నను రూ.385కు విక్రయించగా నార్మల్ డైరీ కేవలం రూ.340 మాత్రమే ఎందుకు విక్రయించారు. దీనికి ప్రస్తుత చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి వివరణ ఇవ్వాల్సింది పోయి బురద జల్లుతున్నారని ఆరోపించడం సబబు కాదు. సంస్థను రూ. 45 కోట్ల నష్టం చేశానని తనపై చైర్మన్ ఆరోపిస్తున్నారు. ఉద్యోగుల పదోన్నతిలోకలు జరిగాయని ఆరోపణలు సరైనవి కావు దీనిపై సిబిఐ విచారణకు సిద్ధం. తన పదవిని రద్దు చేసినందుకు హైకోర్టు వెళ్లి స్టే తీసుకొని పాల వర్గాన్ని కొనసాగించాను. కోర్టులో కేసు నడుస్తుంటే ఎన్నికలు ఎలా పెట్టారు. డిసిఓ చెప్పాలి. గతంలోనే నార్మాల్ సంస్థ రూ. 50 కోట్ల నష్టం ఉందని జనరల్ బాడీ లోప్రకటించానని ఎందుకు సంస్థను కొనసాగిస్తున్నారు చెప్పాలి. 23 ఏళ్లుగా విధుల్లో ఉన్న 200 మంది ఉద్యోగులకు ఒక్కపైసా తీసుకొకుండా పదోన్నతులు కల్పించాం. 235 మంది ఉద్యోగులకు పర్మినెంట్ చేశాం. ప్రస్తుతం పాడి రైతులకు మూడు బిల్లులు పెండింగ్ ఉన్నాయి. గతంలో ప్రతిరోజు 90 వేల లీటర్లను విక్రయించాం. ప్రస్తుతం కేవలం 40 వేల లీటర్లు మాత్రమే విక్రయాలు సాగుతున్నాయని ఇలా కొనసాగిస్తే సంస్థ లాభాల్లో ఇలా వస్తుంది అని చైర్మన్‌ను ప్రశ్నించారు. నాకంటే లీటర్ ఎక్కువ పాలను విక్రయించి చూపించాలి. అధికారులను రాగానే దసరాలోపు బిల్లు క్లియర్ చేస్తాం, రూ.4 రూపాయల బోనస్ ఇస్తా మని మంత్రులు ఎమ్మెల్యేలు ఇచ్చిన హామీ ఏమైంది. ఉద్యోగస్తులకు రెండు లక్షల ఇన్సూరెన్సును రూ.5 లక్షలు చేస్తే ప్రస్తుత చైర్మన్ దానిని రెండు లక్షల కుదించారు. మాజీ చైర్మన్ వెంట కొండల్ రెడ్డి, పాపట్ల నరహరి, భాస్కర్, సందిళ్ల భాస్కర్ తదితరులు ఉన్నారు.

# పెండింగ్ వేతనాలు చెల్లించకుంటే సమ్మె తప్పదు

### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్

### పెండింగ్ వేతనాలకై కలెక్టరేట్ కార్యాలయంలో నిరసన తెలిపిన మెడికల్ కాంట్రాక్ట్ కార్మికులు



భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుధ్య, సెక్యూరిటీ గార్డ్స్ కార్మికుల 3 నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించకుంటే పరిశుద్ధ్య పనులను నిలుపుదల చేసి త్వరలో నిరవధిక సమ్మె నిర్వహిస్తామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి ఇమ్రాన్ తెలిపారు. సోమవారం పెండింగ్ వేతనాలు చెల్లించాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిరసన తెలిపి అనంతరం జిల్లా కలెక్టర్ హనుమంత రావుకి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ భువనగిరి జిల్లా హాస్పిటల్లో పనిచేస్తున్న మెడికల్ కాంట్రాక్ట్ కార్మికులకు రావాల్సిన 3నెలల జీతాలు ఇవ్వమని అడిగితే సంబంధిత టీ. వి. టీ ఏజెన్సీ యజమాన్యం కార్మికులను వేధింపులకు గురి చేస్తూ కార్మికుల శ్రమను దోచుకుంటున్నాడని అయన ఆరోపించారు. జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు ఇవ్వకపోగా ఇచ్చే తక్కువ వేతనాలు 3 నెలలు అవుతున్న నేటికీ ఇవ్వకుంటే కార్మికుల జీవనం సాగేది ఎలా అని ప్రశ్నించారు. వేతనాలు లేక నెలవారి ఇంటి అద్దెలు పొదుపు సంఘాల చెల్లింపులు, పిల్లల ఫీజులు, ఈఎంఐలు కట్టుకోలేక బయట అప్పులు చేస్తూ వచ్చే జీతాలు వడ్డీలకు కూడా సరిపోని దుస్థితి నెలకొన్నదని అన్నారు. కనుక విటిపై విచారణ జరిపి కార్మికులకు న్యాయం చేసి, పెండింగ్లో ఉన్న 3 నెలల వేతనాలు తక్షణమే అందించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావుని కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాంట్రాక్ట్ కార్మికులు సులోచన, భారతమ్మ, కృష, నాగరాణి, లలిత, కృష్ణవేణి, లక్ష్మయ్య, విజయలక్ష్మి, మమత, సురేఖ, పద్మ, రేణుక, లక్ష్మి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బేతెస్థ సెమీ క్రిస్మస్

### 100 మంది వృద్ధులకు, వితంతులకు బట్టల పంపిణి

### బిషప్ దుర్గం ప్రభాకర్ -కరుణ శ్రీ





చివ్వెంల, మేజర్‌న్యూస్ : ఘనంగా బేతెస్థ సెమీ క్రిస్మస్ వేడుకలు సోమవారం మండల పరిధి లోని ఖాసీంపేట గ్రామంలో బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్ దుర్గం ప్రభాకర్– కరుణ శ్రీ (హెప్సిబా) ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగికులు అంతర్జాతీయ ప్రసంగికులు బిషప్ యం.జాషువా -ఎస్తేర్ రాణి హైదరాబాద్ వారు పాల్గొని క్రీస్తు బోధనలు ప్రవచనాలు చెప్పినారు. అనంతరం వారికీ సన్మానం చేసి వారి చేతుల మీదుగా 100 మంది పేద వితంతు వృద్ధ మహిళలకు దుస్తుల పంపిన చేసినారు. అనంతరం కేక్ కట్ చేసి అరటి పండ్లు స్విట్స్ పంచి పెట్టి, 1000 మంది క్రైస్తవ భక్తులకు పేమ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రెవ ఇరుగు శాంసన్, సూర్యాపేట పట్టణ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు అధ్యక్షులు రెవ ఇంజమూరి గాబ్రియేల్, సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షులు రెవ డా. జలగం జేమ్స్, కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు రెవ. డా. వి.యెషయా, పాస్టర్ బొక్క ఏలీయా రాజు, రూరల్ అధ్యక్షులు పాస్టర్ యల్క ప్రభాకర్, రూరల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రెవ ఏర్పుల క్రిస్టోఫర్, పెన్ పహాడ్ అధ్యక్షులు రెవ. డా. డి.జాన్ ప్రకాష్, సీనియర్ పాస్టర్ గుంటూరు బాబు రావు, రెవ. డా. పంది మార్కు, పాస్టర్ యం.రూబెన్, పాస్టర్ కొండేటి లాజర్, పాస్టర్ హెూసన్నా, పాస్టర్ టి.కిరణ్ బాబు, పాస్టర్ పుల్లూరి బోయాజ్, పాస్టర్ పిట్టల సామెల్, యడవెల్లి యేసుపాదం, ఆదిమాళ్ళ బాబు, మామిడి ఉపేందర్, మీసాల తీతు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంను కలిసిన యువజన కాంగ్రెస్ నేత బల్ల యాదేశ్



రాజపేట, మేజర్‌న్యూస్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని యాదాద్రి భువనగిరి యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బల్ల యాదేశ్ నేత జూబ్లీహిల్స్ నివాసంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి. సీఎంను సన్మానించారు. రైతులకు 2 లక్షల రుణమాఫీ చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి సంవత్సరము అవుతున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యాదేశ్ మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కలిసిన బుర్రి బాలచందర్ గౌడ్



బీబీనగర్,మేజర్,న్యూస్ః కాంగ్రెస్ సేవాదల్ నాయకులు డాక్టర్ బుర్రి బాలచందర్ గౌడ్ సోమవారం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సేవాదల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని చీకటిమామిడి గ్రామానికి చెందిన జీడిమల్ల పెంటయ్య ఆదివారం సాయంత్రం మరణించారు. విషయం తెలుసు కున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాటికొండ సైదులు సోమవారం కుటుంబ సభ్యులను పరామర్శించి, పార్థివదేహాన్నికి వాళులర్పించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం చెప్పి అన్ని విధాల ప్రభుత్వం నుండి పార్టీ పరంగా ఆదుకుంటానని ధైర్యం చెప్పారు. అనంతరం తన వంతుగా రూ.5000/- ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ నెంబర్ బోయపల్లి రాములు, చింతల భిక్షం, జీడిమల్ల శీను, లింగయ్య పార్టీ సీనియర్ నాయకులు ప్రజాపతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని చీకటిమామిడి గ్రామానికి చెందిన జీడిమల్ల పెంట



య్య ఆదివారం మరణించారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు గండు లక్ష్మయ్య సోమవారం ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించి, నివాళులర్పించి, ఓదార్చి మనోధైర్యం చెప్పినారు. అనంతరం తన వంతుగా ఆ కుటుంబ సభ్యులకు రూ.5000 రూపాయల ఆర్థిక సాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చింతల బిక్షం, జీడిమల్ల శ్రీను, బోయపల్లి కృష్ణయ్య, జీడిమల్ల నర్సింహ్మా, చింతల లింగయ్య, పులకరం ఆంజనేయులు, జీడిమల్ల లింగయ్య,వగ్గు లక్ష్మయ్య, శేఖర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే కుంభం



భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల హాస్టల్‌ను ఆర్డీవోతో కలిసి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ మీరు మంచి విద్యను నేర్చుకొని మీ తల్లి తండ్రులు గర్వపడే విధంగా ఉన్నత స్థితికి చేరాలని కోరారు. అనంతరం హాస్టల్లో ఉన్న టాయిలెట్స్‌ను వంట గదిని సందర్శించారు. భోజనం ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు విధార్థులు స్పందిస్తూ చాలా బాగుందని తెలిపారు. గతంలో కన్నా ఇప్పుడు చాలా నాణ్యమైన భోజనం అందిస్తున్నారని విద్యార్థులు తెలి పారు. తదనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసారు గత ప్రభుత్వం కంటే కాంగ్రెస్ ప్రభుత్వం సీయం రేవంత్ రెడ్డి నాణ్యమైన బోజనం విద్యార్థులకు అందిస్తున్నారని అన్నారు.

ఉద్యమకారుల ఫోరం

# సాగర్ నియోజకవర్గం అధ్యక్షులుగా తెలంగాణ సత్యం



హాలియా, మేజర్‌న్యూస్ : తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాగార్జునసాగర్ నియో జకవర్గం అధ్యక్షులుగా వై.సతీష్ కుమార్, తెలంగాణ సత్యం. ఈ నియామకం పత్రం టియుఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాస్ ఇవ్వడం జరిగింది. తెలంగాణ ఆత్మ గౌరవం కాపాడుకుందాం అమరవీరుల ఆశయాలను సాధన కోసం ప్రతి ఒక ఉద్యమకారుడు ఉండి పోరాటం చేయాలి అని అన్నారు. నా పై నమ్మకం ఉంచి ఈ బాధ్యత ఇచ్చిన రాష్ట్ర కమిటీకి జిల్లా కమిటీకి ధన్యవాదములు తెలుపుతు నా బాధ్యతను సక్రమంగా నెరవేరుస్తానని తెలియపరుస్తున్నాను.

# సిపిఎం జిల్లా కమిటీ సభ్యునిగా కందగట్ల అనంత ప్రకాష్



నారాయ్యాపేటలో జరిగిన సూర్యాపేట జిల్లా సిపిఎం మహాసభలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యునిగా కందగట్ల అనంత ప్రకాష్ ఏకగ్రీ వంగా ఎన్నికయ్యారు. డివైఎఫ్ఐ ఉమ్మడి నల్ల గొండ జిల్లా అధ్యక్షునిగా హుజూర్ నగర్ డివిజన్ సిఐటియు అధ్యక్షుడిగా జిల్లా ఉపాధ్య క్షుడిగా హుజూర్ నగర్ డివిజన్ పార్టీ కమిటీ సభ్యులుగా ఉమ్మిడి నేరేడుచర్ల మండల సిపిఎం కార్యద ర్శిగా పాలకవీడు మండల కార్యదర్శిగా పనిచేసి న అనుభవం ఉన్నదని సుమారు 30 సంవ త్సరాల నుండి సిపిఎం పార్టీ, ప్రజాసంఘాలు వివిధ హోదాల్లో పనిచేసిన అనుభవం ఉన్నదని ఈ క్రమంలో సిపిఎం పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కందగట్ల అనంత ప్రకాష్ మాట్లాడుతూ గత మూడు రోజులుగా జరిగిన సిపిఎం జిల్లా మహాసభల్లో గత మూడు సంవత్సరాలుగా నిర్వహించిన పోరాటాలను ఆందోళన సమీక్షించుకుని భవిష్యత్తు మూడు సంవత్సరాల కాలంలో ప్రజా సమస్యలపై పోరాటాలకు ఆందోళనకు రూపకల్పన చేయటం జరిగిందని ఆయన అన్నారు. సూర్యాపేట జిల్లా సమగ్ర అభివృద్ధికై, వ్యవసాయ కార్మికుల సమస్యలపై రైతాంగ సమస్యలపై యువజన మహిళ సమస్యలపై విద్యా వైద్య రంగంలో ఉన్న సమస్య లపై గిరిజన సమస్యలపై అసంఘటిత సంఘటిత కార్మికుల సమస్యలు, స్కీం వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని పలు తీర్మానాలు చేయడం జరిగిందని ఆయన అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కులం పేరిట మతం పేరిట ప్రజల మధ్య చిచ్చు పెడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకుండా ప్రజల్ని మభ్యపెడుతున్నదని ఆయన అన్నారు. భారత రాజ్యాంగం స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని తీసుకురావడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నదని వాటిని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అధికారులు వచ్చిన కాంగ్రెస్ ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలు వాటితో పాటు అనేక రకాలైన హామీలు ఇచ్చి అధికారులకు వచ్చిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవ త్సర కాలం అవుతున్న మహాలక్ష్మి పథకం కింద ఒక్క ఉచిత బస్సు సౌకర్యం తప్ప, రెండు లక్షల రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు చేయలేదని మిగిలిన 6 గ్యారంటీల సంగతి ఏంటని ఆయన ప్రశ్నించారు. 57 సంవత్సరాలు మహిళలకు నెలకు రూ.2,500 వ్యవసాయ కార్మిక కుటుంబాలకు సంవత్సరానికి 12000 నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇలా అనేక రకాలైన వాగ్దానాలు కాంగ్రెస్ పార్టీ చేసిందని వాటి అమలులో చిత్తశుద్ధి కాను రావటం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలను ఆందోళన ఉధృతం చేస్తామని తెలిపారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్‌ను సన్మానించిన నాయకులు



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తీగల గిరిధర్ రెడ్డి ఇటీవల తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని దిర్శనపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చైర్మన్‌ని శాలువాలతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పాండవుల లింగన్న, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు రాచకొండ అయోధ్య, పిల్లలమర్రి అశోక్,గంట సైదులు, గంట రామకృష్ణ,వెంకన్న, యువజన నాయకులు హరికృష్ణ, మహేష్ పాల్గొన్నారు.

## సర్వీస్ రోడ్డు పక్కన నిర్మిస్తున్న

# కెనాల్ పనుల గురించి హైవే అథారిటీ అధికారులతో సమావేశం



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో సర్వీస్ రోడ్డు పక్కన నిర్మిస్తున్న కెనాల్ పనుల గురించి హైవే అథారిటీ అధికారులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ... వర్షాకాలంలో వచ్చినటువంటి వరదనీటి సమస్య పరిష్కారం దిశగాకల్వర్టు నిర్మాణ పనుల గురించి అధికారులతో చర్చించారు. అనంతరం తంగడపల్లి రోడ్డు ఉన్నటువంటి నాగులకుంట సుందరీకరణ పనులను, డ్రైనేజ్ నిర్మాణ పనులను పర్యవేక్షించి కల్వర్టు నిర్మాణ పనుల గురించి ఇరిగేషన్ అధికారులకు పలు సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హైవే అథారిటీ భీమేశ్ చౌదరి, ప్రాజెక్టు మేనేజర్ సంజీవ అథారిటీ మేనేజర్, తహశీల్దార్ హరికృష్ణ, ఇరిగేషన్ డి ఈ రాజ వర్ధన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నరసింహారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి,మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, పబ్బు రాజు గౌడ్, ఉబ్బు వెంకటయ్య,మోగదాల రమేష్ వీరమళ్ల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు,

# జిల్లా కమిటీ సభ్యులుగా కందాల శంకర్ రెడ్డి, పులుసు సత్యంలు ఎన్నిక

నూతనకల్, మేజర్‌న్యూస్ : గత మూడు రోజుల నుండి జిల్లా కేంద్రంలో జరిగిన సిపిఐఎం మూడవ జిల్లా మహాసభలో మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన కందాల శంకర్ రెడ్డి, పులుసు సత్యం లను జిల్లా కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి సోమవారం తెలిపారు. శంకర్ రెడ్డి, సత్యంలు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నుకున్న రాష్ట్ర, జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలి పారు. పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు శ్రమిస్తూ కృషి చేస్తామనని తెలిపారు.

# వైభవంగా మహా పడిపూజ



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : స్వామి అయ్యప్ప.. శరణమయ్యప్ప. మణికంఠ మందారం గురు స్వాములు బంగారం అంటూ కరిమలవాసుడు అయ్యప్ప స్వామిని కొలుస్తూ సోమవారం చౌటుప్పల్ మండలంలోని పంతంగి గ్రామంలో పాలకూర్ల జంగయ్య గురుస్వామి 18వ మెట్టు సందర్భంగా శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో మహా పడిపూజ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. సంప్రదాయ పద్ధతిలో ఆలయ ప్రధాన అర్చకుడు కొడవటి గంటి రాము శర్మ,శ్రీ సత్యప్రియ గురుస్వామి ఆధ్వర్యంలో కొనసాగించారు.ఈ కార్యక్రమంలో ప్రసాద్ గురుస్వామి, బొబ్బిళ్ళ మురళి గురుస్వామి, వడ్డేపల్లి సత్యనారాయణ గురుస్వామి, సన్నిధాన గురుస్వాములు పగ్గిళ్ళ రాజు, బాతరాజు నగేష్,నందగిరి శ్రీశైలం, శివ, ఆనగంటి వంశీ, మహేందర్, మణికంఠ అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయాంలోనే మెరుగైన వసతులు

**- కస్తూర్బా గాంధీ ఎస్ఓ ఉమాదేవి పై ఫిర్యాదు**

**- యాసంగి పంట పొలాలకు నీటి విడుదల**



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : గురుకుల పాఠశాలల్లో మెరుగైన వసతులు, నాణ్యమైన భోజనం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపట్టిందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. శాలిగౌరారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలను సోమవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి, విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల ఆవరణలోని మరుగుదొడ్లను పరిశీలించి పాఠశాల ఎస్ఓ ఉమాదేవి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాల అశుభ్రతపై జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి కి ఫోన్లో ఫిర్యాదు చేశారు . ఇక్కడ ఎస్.ఓ నిర్లక్ష్యం కళ్ళ ముందు కనిపిస్తుందని పిల్లలు చేతులు శుభ్రం చేసుకుని స్థానంలో చెప్పులు, చెత్తాచెదారం ఉందని ఇక్కడ ఎస్ ఓ ఉమాదేవి పట్టించుకోవడంలేదని జిల్లా విద్యాశాఖ అధికారికి, కస్తూర్బా గాంధీ సెక్రటరీ కి ఫోన్ ద్వారా ఫిర్యాదు చేసి ఇక్కడ ఎస్ఓ ఉమాదేవిని సస్పెండ్ చేయాలని కోరారు. టీచర్స్ అటెండెన్స్ రిజిస్టర్‌ను తనిఖీ చేసి ఒక్క పూట సంతకం చేసిన %ూజు% గురించి అడిగి తెలుసుకున్నారు. మాజీ గురుకులాల సెక్రటరీ %=ా% ప్రవీణ్ కుమార్ కెసిఆర్ కు తొత్తుగా మారి గురుకులాలను అస్తవ్యస్తంగా తయారు చేశారని అన్నారు. పిల్లల శాపం తలిగి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జాడ లేకుండా పోయారని తెలిపారు. అనంతరం శాలిగౌరారం ప్రాజెక్టు నుంచి యాసంగి రైతుల పంట పొలాలకు నీటిని విడుదల చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటిని పొదుపుగా వాడుకోవాలని రైతులను కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్, మండల పార్టీ అధ్యక్షుడు సమరం రెడ్డి, భూపతి అంజయ్య, వడ్లకొండ పరమేష్, చింత ధనంజయ్,మండల తహసిల్దార్ యాదగిరి, మండల విద్యాధికారి సైదులు, ఇరిగేషన్ డి ఈ సత్యనారాయణ, ఏఈ రాములు తదితరులు పాల్గొన్నారు

# గ్రామీణ పేద ప్రజలు వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : గ్రామీణ పేద ప్రజలకు లయన్స్ క్లబ్ వారు అందిస్తున్న ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకువాలని శాలిగౌరారం తహసీల్దార్ పి.యాదగిరి అన్నారు.శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురిజాల అనంత రామశర్మ జ్ఞాపకార్థం వారి కుమారులు కోడలు రైటర్డ్ లెక్చరర్ గురిజాల వెంకటేశ్వర్లు-రామాదేవి ల సహకారం తో సంకల్ప సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నల్గొండ శాలిగౌరారం గ్రామ పంచాయితీ ఆవరణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ముఖ్య అతిథి గా పాల్గొన్న తహసీల్దార్ పి. యాదగిరి వైద్య శిభీరాన్ని ప్రారంభించారు.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ గ్రామీణ పేద ప్రజలు పట్టణ ప్రాంతాల హాస్పిటల్ కు వెళ్ల లేక ఇబ్బందులు పడుతున్న తరుణం లో లయన్స్ క్లబ్ వారు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. అన్ని రకాల స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపట్టడం లో లయన్స్ క్లబ్ ముందంధన్నారు.దాదాపు మూడు వందల మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ రీజన్ ఛైర్మెన్ వెంకటేశ్వర రావు, ఎర్ర శంభులింగారెడ్డి, గంట అంజిరెడ్డి, చార్టర్ ప్రసిడెంట్ బుడిగె శ్రీనివాసులు, ఎంపీవో పద్మ, పంచాయితీ కార్యదర్శి విజయ్ కుమార్, సంకల్ప సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ జనరల్ మేనేజర్ దుబ్బాక రాము యాదవ్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు డెంకల సత్యనారాయణ, కోశాధికారి వడ్లకొండ బిక్షం, ప్రోగ్రాం ఛైర్మెన్ రామడుగు వెంకట్రామ శర్మ, లయన్స్ క్లబ్ సభ్యులు దునక వెంకన్న, దామెర్ల శ్రీనివాస్, నిమ్మల ఆంజనేయులు, మురారిశెట్టి కరుణాకర్, దాచవరం జగదీష్ బాబు, నిమ్మల వీరస్వామి, బట్ట చిన సైదులు, గండూరి విజయ లక్ష్మి, కర్నాటి శివ శంకర్, కప్పల శ్రీకాంత్, ప్రముఖ డాక్టర్లు కరీముల్లా, కిషన్, శ్రీలీనా మాధురి, తేజశ్రీ, వైద్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# ఆత్మహత్య చేసుకుంటున్న వ్యక్తిని కాపాడిన పోలీసులు




శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతున్న వ్యక్తిని పోలీసులు కాపాడారు. శాలిగౌరారం ఎస్ఐ సైదులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని అంబారీపేట గ్రామానికి చెందిన శివకోటి ఉపేంద్ర చారి సోమవారం కుటుంబ కలహాలతో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకుంటానని ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. వెంటనే స్పందించిన పోలీసు లు సెల్ ఫోన్ సిగ్నల్ ద్వారా ఉన్న ప్రదేశాన్ని చేరుకొని అదుపులోకి తీసుకుని కుటుంబ సభ్యులకు అప్పగించారు కార్యక్రమంలో దేవేందర్, జానయ్య ,రవి నాయక్, వెంకటయ్య పాల్గొన్నారు

# ఎస్టీ బాలుర హాస్టల్లో రగ్గుల పంపిణీ

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : నేరేడుచర్ల పట్టణంలోని ఎస్టి బాలుర హాస్టల్లో సోమవారం సూర్యాపేట జిల్లా తాసిల్దార్ల సంఘం ఆధ్వర్యంలో నేరేడుచర్ల తాసిల్దార్ సైదులు విద్యార్థులకు రగ్గులను పంపిణీ చేశారు.

# సీఎంఆర్ఎఫ్ కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణి

**కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు**



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : నల్లగొండజిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు కుందుర్ జేవిరెడ్డి, ఆదేశ అనుసారం సోమవారం నాడు తహసిల్దార్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి సీఎంఆర్ఎఫ్ చెక్కులను తహసిల్దార్ కిరణ్ కుమార్ తో కలిసి గుర్రంపోడు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తగ్గుల సర్వయ్య మరియు మాజీ జెడ్పిటిసి గాలి రవికుమార్ గౌడ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మాజీ ఎంపిటిసి కంచర్ల వెంకటేశ్వర రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్, సూదిని జగదీశ్వర్ రెడ్డి, గుర్రంపోడు మండలం లో కట్ట వారి గూడెం, పిట్టలగూడెం, మోసంగి, తేనెపల్లి, కాల్వపల్లి, నడికుడ , చేపూరు, గ్రామాల లబ్ధిదారులకుసీఎంఆర్ఎఫ్ కళ్యాణ లక్ష్మిచెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కుప్ప రాములు,స్థానిక మాజీ సర్పంచ్ సయ్యద్ మియా, మాజీ ఎంపీటీసీ చిన్న సత్తయ్య యాదవ్, పిఎసిఎస్ చైర్మన్, యాదవ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ పగిళ్ల లాలయ్య, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మేడి వెంకన్న, మాజీ సర్పంచులు బొమ్మ శీను యాదవ్, చ నమల ప్రతాప్ రెడ్డి, మదర్న, చాడ చక్రవర్తి, మండల నాయకులు తగ్గుల యాదయ్య యాదవ్, కిరణ్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

# మాలల సింహ గర్జనను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

**మాల మహానాడు దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు బోయిని చంద్రమౌళి**



దేవరకొండ, మేజర్‌న్యూస్ : డిసెంబర్ 1 హైదరాబాదులో పెరేడ్ గ్రౌండ్లో జరిగిన రాష్ట్రస్థాయి మాలల సింహగర్జన సభను విజయవంతం చేసినందుకు సోమవారం దేవరకొండ పట్టణంలో మాల మహానాడు కమిటీ మీడియా సమావేశం ఏర్పాటు చేసింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నల్గొండ జిల్లా కోఆర్డినేటర్ బహుజన మేధావి బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం అనునిత్యం పోరాటం చేస్తున్న డా. ఏకుల రాజారావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు అనంతరం దేవరకొండ డివిజన్ అధ్యక్షులు ఏకుల సురేష్ మాల మహానాడు దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు బోయిని చంద్రమౌళి మాట్లాడుతూ హైదరాబాదులో మాలల అస్తిత్వం కోసం రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు చేసిన మాలల సింహ గర్జనను దేవరకొండ నియోజకవర్గం మాల మహానాడు కమిటీ సభ్యులు మరియు ఉద్యోగస్తుల కమిటీ సభ్యుల హలో మాల చలో హైదరాబాద్ పిలుపుమేరకు ఆదివారం నియోజక వర్గంలోని మాలలు వారి అస్తిత్వం కోసం వారి జనాభా ఐక్యత చాటి చెప్పడం కోసం నియోజకవర్గ మాల మహానాడు కమిటీ సభ్యుల ఉద్యోగ కమిటీ సభ్యుల ప్రతి మండల కమిటీ సభ్యుల ప్రతి గ్రామ కమిటీ సభ్యుల కృషితో ప్రతి గ్రామంలోని మహిళలు ఉద్యోగస్తులు రైతులు విద్యార్థులు మేధావులు మాలలందరూ ఐక్యతతో హైదరాబాద్ సింహ గర్జన సభ కు బయలుదేరి విజయవంతం చేసిన ప్రతి మాల కుటుంబ సభ్యులందరికీ పేరు పేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎర్ర వెంకటయ్య నంది వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

ఘనంగా

# చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి జన్మదిన వేడుకలు

### మంత్రి ఎమ్మెల్యే సమక్షంలో కేక్ కట్ చేసిన చింతకుంట్ల దంపతులు



కేక్ కట్ చేస్తున్న లక్ష్మీనారాయణ రెడ్డి దంపతులు.

కోదాడ, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాది ఎడమ కాలువ చైర్మన్ పిసిసి మెంబర్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం ఆయన నివాసంలో ఘనంగా జరిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి, ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి తోపాటు నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు,అధికారులు, కార్యకర్తలు లక్ష్మీనారాయణ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రానికి చెందిన గట్టు మాధవి శ్రీనివాస్ గతంలో అనారోగ్యానికి గురై ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన 28 వేల రూపాయల విలువగల చెక్కును కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్ చేతుల మీదుగా వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాస నీలిమ చంద్రశేఖర్, మాజీ ఎంపిటిసి వెంకటంపేట బాలయ్య , గ్రామశాఖ అధ్యక్షుడు శేఖర్, ఎలిమినేటి సత్తిరెడ్డి, అశ్వక్, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# నూతన కానిస్టేబుల్‌లకు పోలీస్ స్టేషన్‌ల కేటాయింపు

### విధుల నియామక పత్రాలు అందించి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

- పోలీసు విధులు చాలా ప్రత్యేకమైనవి
- ప్రజలకు సేవలు అందించడానికి పోలీసు ఉద్యోగం చక్కని అవకాశం




సూర్యాపేట, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పోలీసు రిక్రూట్‌మెంట్ నందు ఉద్యోగం పొంది 9 నెలల శిక్షణ పూర్తి చేసుకొని 281 మంది నూతన కానిస్టేబుల్స్ జిల్లా కు వచ్చారు. ఇందులో 197 మంది సివిల్ కానిస్టేబుల్స్, 84 మంది ఏఆర్ కానిస్టేబుల్స్ ఉన్నారు. జిల్లాకు వచ్చిన 281 మంది నూతన కానిస్టేబుల్‌లకు జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ సూర్యాపేట జిల్లా కేంద్రంలో గల ఎస్వీ డిగ్రీ కళాశాల ఆడిటోరియం నందు జరిగిన సమావేశంలో విధుల నియామక పత్రాలను, పోలీస్ స్టేషన్ నియామక పత్రాలను అందించారు. నియామక పత్రాలు పొందిన నూతన కానిస్టేబుల్‌లకు ఎస్పీ శుభాకాంక్షలు తెలిపి విధుల నిర్వహణకు సంబంధించి పలు కీలక సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. సివిల్ విభాగంలో పురుషులు 129 మంది, మహిళలు 68 మంది, ఏఆర్ విభాగంలో పురుషులు 65 మంది, మహిళలు 19 మంది ఉన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమాజంలో పోలీసు విధులు అనేవి చాలా ప్రత్యేకమైనవి, ఇతర శాఖల విధులతో పోలిస్తే పోలీసు డ్యూటీ క్లిష్టమైనది, సవాళ్లతో, లక్ష్యాలతో కూడినది అన్నారు. విధుల నిర్వర్తించే సమయంలో సమాజం దృష్టి పోలీసు సిబ్బందిపై ఉంటుంది కావున చక్కని యూనిఫాంలో క్రమశిక్షణతో, బాధ్యతగా, ఆదర్శంగా విధులు నిర్వర్తించాలని, ప్రజలతో మర్యాదగా మాట్లాడాలని తెలిపినారు. ప్రజలకు సేవలు అందించడానికి పోలీసు ఉద్యోగం మంచి మార్గం అన్నారు. క్రిమినల్స్ పట్ల కఠినంగా వ్యవహరిస్తూనే సాధారణ ప్రజలతో స్నేహపూర్వక వాతావరణం కలిగి ఉండాలని ఆదేశించారు. సమస్యలతో బాధితులు పోలీసు స్టేషన్‌కు వస్తారు అలాంటి వారికి ధైర్యం, భరోసా కల్పించాలని అన్నారు. మన ప్రవర్తన, మన విధుల వల్ల మన తల్లిదండ్రులకు, పోలీస్ శాఖకు, ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని కోరారు. అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి, అందరికీ సమాన సేవలు అందించాలి, బాగా పని చేసే వారికి సమాజంలో గుర్తింపు ఉంటుంది, రివార్డులు అందిస్తాం అన్నారు, క్రమశిక్షణ లేకుండా ప్రజలను ఇబ్బందులు పెడితే శాఖాపరమైన చర్యలు ఉంటాయి అని హెచ్చరించారు. శిక్షణలో నేర్చుకున్నవి అన్ని గుర్తు పెట్టుకోవాలి, ఎలాంటి విధులైనా నిర్వర్తించే విధంగా మానసిక దృఢత్వంతో, ఆత్మవిశ్వాసంతో ఉండాలి, ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవాలి అన్నారు, వత్తిడి లేకుండా పని చేయాలి, విధులతో పాటుగా ఆరోగ్యం కాపాడుకోవాలి అన్నారు. పని చేసే చోట సీనియర్స్‌ను గౌరవించాలి, క్షేత్రస్థాయిలో సమస్యలను అధిగమించడం, పరిష్కరించడం నేర్చుకోవాలి, సాంకేతికత బాగా అభివృద్ధి చెందినది సోషల్ మీడియా బాగా ప్రాచుర్యంలో ఉన్నది యూనిఫామ్ లో ఉండి సెల్ఫీ వీడియోలు రీల్స్ లాంటివి సోషల్ మీడియా నందు పెట్టవద్దు అని తెలిపారు. విధుల నిర్వహణలో పురుషులు మహిళలు అందరూ సమానమే, అన్ని విధులు అందరూ నిర్వర్తించాల్సి ఉంటుంది. లక్ష్యంతో పనిచేసి అక్రమ రవాణాను, అసాంఘిక కార్యకలాపాలను నివారించాల్సిన బాధ్యత మీపై ఉన్నది, పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా ను అరికట్టడంలో, డ్రగ్స్ నివారించడంలో, సైబర్ మోసాలను నివారించడంలో, మహిళలకు రక్షణ కల్పించడం బాగా పని చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం నందు ఆర్మడ్ అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ శిక్షణలో నేర్చుకున్న విధంగా క్రమశిక్షణతో ఉంటూ విధులు నిర్వర్తించాలి, సమయానికి విధులకు చేరుకోవాలి, ఏదైనా సమస్య ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమం నందు ఏఆర్ అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి, ఏఆర్ డిఎస్పి నరసింహ చారి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు, ఆర్మడ్ ఇన్స్‌పెక్టర్స్‌లు నారాయణ రాజు, నరసింహ, సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ఆర్ఎస్ఐలు సురేష్, అశోక్, అన్వర్, నూతన కానిస్టేబుల్స్, సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

- కోదాడ ప్రాంత సర్వతోముఖాభివృద్ధి మా లక్ష్యం
- రైతుల కోసం లిఫ్టలకు అధిక ప్రాధాన్యత ఇస్తాం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- ఎమ్మెల్యే పద్మావతి రెడ్డితో కలిసి కోదాడ నియోజకవర్గంలో 100 కోట్లతో రోడ్ల అభివృద్ధిపనులకు శంకుస్థాపన



రహదారి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పక్కన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్.



కోదాడలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌కు శంకుస్థాపన చేసి మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తదితరులు.

కోదాడ, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ నిధులతో చేపడుతున్న పనులలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని, ఎక్కడైనా నిర్మాణాలలో లోపాలు ఉంటే అధికారులు, గుత్తేదారులదే బాధ్యత అని భారీ నీటిపారుదల పౌరసరఫాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం కోదాడ నియోజకవర్గం లోని మోతే, నడిగూడెం, మునగాల, అనంతగిరి, కోదాడ పట్టణం, చిలుకూరు మండలాలలో 100 కోట్లకు పైగా నిధులతో రహదారుల అభివృద్ధి పనులకు, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్, ఆర్ అండ్ బి కార్యాలయాలకు స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రానికి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డితో కలిసి శంకుస్థాపనలు చేశారు. అనంతరం మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గ సర్వతో ముఖాభివృద్ధి మా లక్ష్యమని అన్నారు. రాబోయే నాలుగు సంవత్సరాలలో నియోజకవర్గంలో అభివృద్ధి మరింత జరుగుతుందన్నారు. కోదాడ పట్టణానికి వంద పడకల ఆసుపత్రి, తోపాటు ప్రజల సౌకర్యార్థం సిటీ స్కాన్ ఏర్పాటు చేశామని, రైతుల కొరకు అన్ని లిఫ్టులు పూర్తి స్థాయిలో మరమ్మత్తులు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. కోదాడ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలు పారుదలై మంచి పంటలు పండే విధంగా చర్యలు తీసుకుంటాం అన్నారు. 40 కోట్లతో రెడ్ల కుంట లిఫ్ట్ మంజూరు చేసాంఅన్నారు. సాగునీటికి త్రాగునీటికి విద్య కొరకు అధిక ప్రాధాన్యత ఇస్తామని, సామాన్యులకు అనుకూలంగా వసతులు కల్పిస్తున్నామనీ అన్నారు. కోదాడ నియోజకవర్గంలో బారాసపాలనలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ శాసనసభ్యులు ఉత్తమ్ పద్మావతి, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, మాజీ శాసనసభ్యులు వి చందర్రావు, ఆర్డిఓ లు వేణుమాధవ్, సూర్యనారాయణ,ఏసీపి నాగేశ్వరరావు, ఆర్ అండ్ బి ఈఈ సీతారామయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, పిసిసి మెంబర్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తావరపు పాండురంగారావు, పారా సీతయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు, కమిషనర్,ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.